పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికేట్‌ల పరిశీలన

నవతెలంగాణ-నంగునూరు



ఈసెట్ ఆన్లైన్ స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి సోమవారం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో 205 మంది విద్యార్థుల సర్టిఫికేట్‌లను పరిశీలించినట్లు ప్రిన్సిపాల్ జి. సూర్యనారాయణ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు పూర్తి చేసి నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈసెట్లో ర్యాంక్ పొందిన విద్యార్థులు ముందుగా ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 12 వరకు రాజగోపాల్ పేట కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతుందన్నారు. విద్యార్థులు ర్యాంక్ కార్డు, డిప్లొమా మార్కుల మెమో, ఆధార్ కార్డు, కులం, ఆదాయం, స్టడీ సర్టిఫికెట్లు వెంట తెచ్చుకోవాలన్నారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం లాగిన్, ఐడీ అంద జేస్తామని, ఆప్షన్లు పెట్టుకున్న వారికి 18న సీట్లు కేటాయిస్తామని తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

1

మంగళవారం | 11 జూన్ 2024 | www.navatelangana.com

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-న్యాల్‌కల్



బైక్ అదుపు తప్పి కిందపడడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని శంశోల్లాపూర్‌లో ఆదివారం రాత్రి జరిగింది. హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని కల్‌వాడి గ్రామానికి చెందిన మన్నే బాలాజీ(36) అనే వ్యక్తి బాల్కి నుంచి బైక్‌పై వస్తుండగా.. శంశోల్లాపూర్ సరిహద్దు శివారులో బైక్ అదుపు తప్పి కిందపడింది. దాంతో తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

- రీ -ఎగ్జామ్ నిర్వహించాలి
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



నీట్ అవకతవకలు పై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ.. ఒకే సెంటర్ నుంచి వరుసగా రోల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను ఎలా పొందుతారని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ, ఎన్‌టీఏ సంయుక్తంగా వైద్య విద్యను ప్రైవేటీక రించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమా దకరంగా మారుతుందన్నారు. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్నారు. ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్రమైన విచారణ జరిపించి, రీ-ఎగ్జామ్ నిర్వ హించాలని కోరారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రజనీకాంత్, విజయ్, రజినీకాంత్, కార్తీక్, వికా స్, సాయి, కృష్ణ, రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

- నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్

నవతెలంగాణ-మెదక్



నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మెదక్ పట్టణంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి 720 మార్కులకుగాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి ర్యాంకు రావడంతో పాటు అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసి వారే ఉండటం గమనార్హం అన్నారు. గత సంవత్సరం ఇద్దరికి అంతకు ముందు నలుగురికి మాత్రమే 720 మార్కులు ఆల్ ఇండియా ర్యాంక్ రాగా ఈ సంవత్సరం 67 మందికి మొదటి ర్యాంకు రావడంపై దేశ వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నుంచి ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయచరణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించి వెంటనే నీటి పరీక్ష 2024 పరీక్షలు మళ్ళీ నిర్వహించాలన్నారు. సక్రమంగా ఏ పరీక్షలు నిర్వహించలేదని ఎన్టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఎంపికలో పేదలపై కుట్ర

అర్హులకు లభించని చోటు
కలెక్టర్‌కు వినతి పత్రం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఎంపికలో కుట్ర జరిగిందని అర్హులకు కాకుండా సొంత ఇల్లు, స్థలాలు ఉన్న వారిని ఎంపిక చేయడం జరిగిందని, అనర్హుల పేరు తొలగించాలని సమగ్రంగా సర్వే చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించకుండానే జాబితా ప్రకటించి ప్రజల మధ్య కొట్లాట పెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో గజ్వేల్ పట్టణంలో గుర్తింపు కార్డు లేకుండా సొంత ఇల్లు కలిగిన వారికి, ఆస్తులు భూములు ఉన్నవారికి జాబితాలో పేర్లు ప్రకటించడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలుగా అద్దెకు ఉంటున్న వారి పేర్లుగాని, గతంలో పట్టా సర్టిఫికెట్లు పొందిన వారి పేర్లుగాని లేవన్నారు. డబల్ బెడ్ రూమ్ ఎంపికలో పక్షపాతంగా వ్యవహరించి డ్రా తీయడం జరిగిందన్నారు. వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు నర్సింలు పద్మ కవిత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైను నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

పెద్ద కోడూర్ గ్రామ భూనిర్వాసితులు




నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రైల్వే లైన్ నిర్మాణంలో కోల్పోతున్న తమ స్థలాలకు నష్టపరిహారం అందించే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరుకు చెందిన భూనిర్వాసితులు ఆవేదం వ్యక్తం చేశారు. ఈ మేరకు తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు మొరపెట్టుకున్నారు. అంతకుముందు కొంతసేపు నిరసన వ్యక్తం చేశారు. 2006లో తాము సుమారు 500 మంది ఓ వెంచర్‌లో స్థలాలు కొన్నామని తీరా ఇప్పుడు రైల్వే లైన్ ప్రాజెక్టు నిర్మాణంతో ఆ స్థలాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల విలువైన ఆ భూములకు ప్రభుత్వం నామమాత్రపు పరిహారం ఇస్తామనడం సరైంది కాదన్నారు. తమకు ఎలాంటి నోటీసులు లేకుండా పనులు ప్రారంభించడానికి రైల్వే అధికారులు సైతం సన్నద్ధం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. తమ స్థలానికి బదులు మరోచోట స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 14 ఫిర్యాదులు వచ్చాయి వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేయాలి

- జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం టీఎన్జీవోస్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంటు ఎలక్షన్‌లో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలతో ప్రతి ఒక్కరూ ఓటు వేసుకునే విధంగా అవకాశం కల్పించిన కలెక్టర్ వల్లూరి క్రాంతికి, అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్‌కి జిల్లా టీఎన్జీవో యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ.. జిల్లాలోని ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని.. ప్రతి సం క్షేమ పథకాన్ని లబ్ధిదారులకు చేరవేసే ప్రక్రియలో ఉద్యో గులందరూ పాలుపంచుకొని సంగారెడ్డి జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వి.రవి, అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కసిని శ్రీకాంత్, కోశాధికారి జి.శ్రీనివాస్, టీఎన్జీఎస్ జాయింట్ సెక్రెటరీ మమత, సుధామణి,కొండలు, సురేష్ పాల్గొన్నారు.

'అధిక ఫీజు' వసూలుపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి.నాగేశ్వరరావు

నవతెలంగాణ-పటాన్‌చెరు



అధిక ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్న ప్రయివేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పటాన్‌చెరు మండల తహసీల్దార్ రంగారావుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పటా న్‌చెరు నియోజకవర్గంలో అధిక ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్న ప్రయివేటు విద్యా సంస్థలపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. విజ్ఞాన్, సాయి స్కూల్, భాష్యం, త్రివేణి, నారాయణ, చైతన్య, గీతా, మంజీర స్కూల్స్, వివేకా నంద, వీఎస్ఆర్ మోడల్ స్కూల్, ప్రా చిన్, కాండీడస్ ఇంటర్నే షనల్ స్కూల్స్‌లో 2024-2025 విద్యా సంవత్సరం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఇష్టం వచ్చిన రీతిలో డొనేషన్లు వసూలు చేస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. స్కూల్ డ్రెస్సులు, బుక్స్, స్టేషనరీ పేరుతో ఎలాంటి రసీదులు ఇవ్వ కుండా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని మండి పడ్డారు. 2005లో వచ్చిన విద్యాహక్కు చట్టాన్ని ఒక్క స్కూ ల్ కూడా అమలు చేయడం లేదన్నారు. 25 శాతం రిజర్వేషన్ కలిగిన విద్యార్థులకు ఉచితంగా చదివించాలని వున్న ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. విద్యార్థుల, తల్లిదండ్రుల తో ఆడుకుం టున్న ప్రైవేటు విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని,విద్యా హక్కు చట్టాన్ని ప్రతి విద్యా సంస్థలలో అమలు చేయాలని,లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సురేష్, మూర్తి, సురేష్ మార్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాసం కల్పించాకే భూములు తీసుకోవాలి

- హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్

నవతెలంగాణ-జహీరాబాద్



నిమ్జ్ పరిధిలో భూమిలేని కూలీలకు పునరావాసం కల్పించిన తర్వాతనే భూములను స్వాధీనం చేసుకోవాలనే హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామచందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జహీరాబాద్ పట్టణంలోని నిమ్జ్ కార్యాలయం ఎదుట ఎల్గోయి, ముంగితాండా, ముంగి గ్రామాలకు చెందిన కూలీలతో కలిసి ధర్నా చేసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాంచందర్ మాట్లాడుతూ.. కూలీలకు ఉన్న 2013 చట్టం లోని హక్కులు మరియు 2016లో హైకోర్టు ఆదేశాల ప్రకారం భూమి లేని కూలీలకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసినారు. భూములను స్వాధీనం చేసుకు ంటామని.. పంటలు వేయొద్దంటూ రెవెన్యూ, నిమ్జ్ అధికా రులు చెప్పడం సరికాదన్నారు. 2013 చట్టంలో వ్యవ సాయ కూలీలకు, ఇతరులకు కల్పించిన హక్కులను అమలు చేయాలని కోరారు. అధికారులు ఏమి అమలు చేయకుండా భూములను స్వాధీనం చేసుకోవద్దన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కె.లక్ష్మన్, శంకర్, సంజీవులు, పాండు, నర్సిములు, షెకెర్,సుజాత, రేకమ్మ, సత్యమ్మ,నిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-కల్హేర్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఐటీ యూ నారాయణఖేడ్ డివిజన్ నాయకులు సతీష్ డిమాండ్ చేశారు. కేంద్రమైన సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రతిభకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంట నే నెరవేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక యథావిధిగా ఆశాలకు ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగ భద్రత కల్పించి.. కనీస వేతనం రూ.18 వేలకు పెంచాల న్నారు. ఆశాలకు నష్టం కలిగించేలా ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయా న్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రతీయేడు 20 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. ఇస్తున్న పారితోషకంలో సగం పెన్షన్ పెం చాలన్నారు. గర్భవతులైన ఆశాలకు 6 నెలల వేతనంతో మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. చదువు ఉండి అర్హత కలిగిన ఆశలకు ఏఎన్ఎం ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 13న కలెక్టరేట్ ఎద ుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆశా కార్య కర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్మికులు భారతి, లక్ష్మి ,యశోద, ప్రేమలత, మంజుల, రేణుక, నరసమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.

నర్సింలు మృతి పట్ల పోలీసులు నిర్లక్ష్య వైఖరి వీడాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



కోహిర్ మండలంలోని బడంపేట గ్రామానికి చెందిన బేగరి నర్సింలు మృతికి కారణమైన అగ్రకుల పెత్తందార ులందరిని వెంటనే అరెస్టు చేయాలని.. పోలీసులు నిర్లక్ష్యం వీడి బాధితులకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులతో కలిసి సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశే ఖర్‌కి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), దళిత సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం సంగారెడ్డి ఎస్పీ కార్యాల యంలో డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కి కూడా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జనా ర్దన్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి బాలరాజు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానెటింగ్ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, ఇమ్మయ్య, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. జిల్లాలో దళితు లపై దాడులు హత్యలు జరుగుతున్న పోలీసులు బాధితుల పక్షాన ఉండటం లేదని విమర్శించారు. బేగరి నర్సింలు చని పోయి 15 రోజులు గడుస్తున్నా.. నిందితులందరిపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిం చారు. కేసు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నర్సిములు మృతికి కారణమైన తొమ్మిదిమంది పేర్లను కుటుంబ సభ్యులు రాత పూర్వకంగా ఇస్తే ముగ్గురి పేర్లు మాత్రమే ఎఫ్ఐఆర్‌లో చేర్చి అరెస్ట్ చేసి రిమాండ్ పంపడం ఎంతవరకు సమాంజసమని ప్రశ్నించారు. మిగిలిన ఆరుగురిని ఎందుకు అరెస్టు చేయ లేదో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. కేసును నీరు గాస్తున్నారని మండిపడ్డారు. వెంటనే గ్రామంలో ఉన్నతాధి కారులు పర్యటించి బాధితులకు భరోసానివ్వాలన్నారు. బాధితుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల భూమి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబనికి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్, సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షులు రవి కుమార్, సీనియర్ దళిత నాయకులు నాగరాజు, శాంసొన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేయని ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలి

- బదిలీల కోసం వారి నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలి
- టీఎస్‌యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



బదిలీల కోసం దరఖాస్తు చేయని ఉపాధ్యాయులకు మరోమారు అవకాశం కల్పిస్తూ దరఖాస్తులు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జిల్లా వై.జ్ఞాన మంజరి మాట్లాడుతూ.. గతంలో ఉపాధ్యాయుల బదిలీల సందర్భంగా లాంగ్ స్టాండింగ్ కాని వారు, కనీస అర్హత నిం డని వారు, బదిలీ కోరుకోని వారు ఇప్పుడు లాంగ్ స్టాండింగ్ అయ్యి బదిలీ కావాలని కోరుకుంటున్న వారికి ఇప్పుడు కొన సాగుతున్న బదిలీ షెడ్యూల్లో భాగంగా బదిలీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వారికి సైతం బదిలీ అవకాశం కల్పి స్తూ అప్లికేషన్స్ పెట్టుకోవడానికి అనుమతించాలన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ను పారదర్శకంగా ఎలాంటి అవకతవగలకు తావు లేకుం డా జరపాలన్నారు. ఈ ప్రక్రియ అంతటికి టీఎస్‌యూ టీఎ ఫ్‌గా అధికారులకు నిరంతరం సహాయ, సహకారాలు అంది స్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు కే.అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయి లు, కోశాది కారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జే.కాశీనాథ్, కార్యదర్శి ఎం.శామయ్య, బి.అరుణశ్రీ, బి.సాయితేజ, ఎశప్ప, నరసయ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు హక్కు పత్రం ఇవ్వాలి

సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం

నవతెలంగాణ-మెదక్



స్మశాన వాటికకు హక్కు పత్రం ఇవ్వాలని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన దళితులు మెదక్ కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం మాట్లాడుతూ. నర్సాపూర్ మండలం కాగజ్‌మద్దూరు గ్రామ దళితులు గత 90 సంవత్సరాలుగా సర్వే నంబర్ 61లో భోందలు పెట్టుకుంటున్న నేటికీ హక్కు పత్రం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాత, ముత్తాతల నుంచి ఎవరైనా చనిపోతే అదే సర్వేనంబర్లోనే పుడుస్తూ వస్తున్నారని తెలిపారు. ధరణి వచ్చిన తర్వాత కొంతమంది వ్యక్తులు దురుద్దేశంతో స్మశాన వాటిక స్థలం తమదంటూ అక్రమించడానికి ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. గ్రామ పంచాయితీ స్మశాన వాటిక స్థలం దళితులదే అంటూ తీర్మానించి నేటి వరకు హక్కు పత్రం రెవెన్యూ అధికారులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అనేకమార్లు తహసీల్దార్, ఆర్డీవోకి విన్నవించినా కనీసం పంచనామా చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు స్పందించి దళితుల స్మశాన వాటిక స్థలం దళితులకే చెందినట్లుగా హక్కు పత్రం ఇవ్వగలరని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, కుమార్, యాదయ్య, కుమార్, నర్సింలు, సలయ్య, శోభ, లచ్చయ్య, యశోద, లక్ష్మి, జ్యోతి, ఎల్లమ్మ, పోచయ్య, సైలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ మొదలకుంటతాండాకు చెందిన రాము నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రాము నాయక్‌ను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పార్టీ మండలాధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నజీబ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ బషీద్, మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షెట్కర్, కోఆప్షన్స్ సభ్యులు నాయక్, పట్టణాధ్యక్షుడు నగేష్ సేట్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు 'బాల కార్మికుల విజయగాథ' పుస్తకం అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు విశ్రాంత మండల విద్యాధికారి దండు అంజయ్య 'బాల కార్మికుల విజయగాథల' పుస్తకాన్ని సోమవారం అందజేశారు. అదేవిధంగా ఈనెల 15న తన ఉద్యోగ విరమణ సమావేశానికి హాజరుకావాలని ఎమ్మెల్యేను కోరారు. ఉద్యోగానికి మాత్రమే విశ్రాంతి ఉందని, నిరంతరంగా విశ్రాంతి లేకుండా బాల కార్మికులను బడిలో చేర్పించడానికి కృషి చేయాలని.. పేద విద్యార్థులకు సహాయం చేయాలని అంజయ్యను ఎమ్మెల్యే కోరారు. 2016 నుంచి సదాశివపేట మండలంలో ఉత్తమ బోధనకు బాల కార్మికులు బడిలో చేర్పించుటకు అందులో పేద బాలికలను కస్తూర్బా బాలిక పాఠశాలలో చేర్పించినందుకు అంజయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై దృష్టి సాధించాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం

వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో జీహెచ్ఎంసీలోని అన్ని శాఖల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికై దృష్టి సాధించాలని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ అన్నారు. పట్టణంలోని వార్డు కార్యాలయంలో సోమవారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ సురేష్ మరియు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాట్లాడుతూ.. మొన్నటి వరకు ఎన్నికల కోడ్ మూలంగా ప్రజల సమస్యలు పేరుకుపోయి పరిష్కారం కాకుండా ఉన్నాయని కావున అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని శానిటేషన్, ఎంటమాలజీ, విద్యుత్ శాఖ, ఇంజనీరింగ్, మంచినీటి అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పను లను కాంట్రాక్టర్ లచే మాట్లాడి వెంటనే పూర్తి చేయాలని అదే విధంగా రామచంద్రాపురం డివిజన్లో చెత్తాచెదారాన్ని రోడ్లపై ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ లైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ జామ్ కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచడానికి బడిబాట

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికే 'బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. బడిబాట ప్రోగ్రాం సందర్భంగా హాస్టల్‌గడ్డ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, ఇస్మాయిల్‌ఖాన్‌పేట ఉన్నత పాఠశాలను సోమవారం ఆమె తని ఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, బడిబాట కార్యక్రమం విజయవంతం కోసం ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలు చేపట్టి ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి



నట్టు తెలిపారు. పిల్లలకు అందించేది అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనన్నారు. తల్లులకే పిల్లల చదువుపై మక్కువ ఎక్కువగా ఉంటుందన్నారు. ఇంతకుముందు ఇదే పాఠశాలల్లో చదివిన పిల్లల తల్లిదండ్రుల ను కలిసి, టీచర్స్, కమిటీ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేవిధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో ప్రయివేటుకు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఈ పనులన్నీ అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీ సభ్యులకే బాధ్యత అప్పగించినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రయివేటు విద్యాసంస్థలకు పంపే పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వపాఠశాలల్లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపాలని, పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవు పెడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని, పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనన్నారు. మధ్యాహ్న పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందిస్తున్నార లేదా, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారలేదా పరిశీలించే బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల దేనని అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఒకటో తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో 791 మంది విద్యార్థులు, రెండో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు 12వరకు ప్రభుత్వ పాఠశాలలో 585 మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు విద్యాధికారులు, కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖా ధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ పీడీ జ్యోతి,టీఎస్ఈడబ్ల్యుఐడీసీ డిప్యూటీ ఈఈ రాంకుమార్, డీపీఎం జయ శ్రీని వా స్, జెడ్పిటీసీ సునీత, ఎంఈఓ వెంకట నర్సింలు, ఎంపీ డీఓ యాదగిరిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ మన్నే అనసూజ, ప్రధానోపాధ్యాయులు సత్తుకొండ పాల్గొన్నారు.



తాటిపల్లిలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని తాటిపల్లి గ్రామంలో సీసీరోడ్డు, డ్రైనేజీ పనులను స్థానిక ఎంపీటీసీ స్వప్న భాస్కర్, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట లక్ష్మారెడ్డి, సురేష్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే అనేక అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ హయాంలో నియోజకవర్గంలోని గ్రామాలు అనేక రకాలుగా అభివృద్ధి చెందుతున్నాయని.. ఈ మేరకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగమేశ్వర్, డి.మారుతి, మైపాల్, కే.పాండు తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశమా.. సన్మాన కార్యక్రమమా?

ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాల్సి ఉండగా.. జులై 3తో ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుందని సర్వసభ్య సమావేశంతో పాటు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మాజీ సర్పంచులు, సామాన్య ప్రజలు, కార్యదర్శులు కూడా సమావేశానికి హాజరు కావడం గమనార్హం. అయితే సర్వసభ్య సమావేశాన్ని ప్రజల సమస్యలపై నిర్వహించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించారని హాజరుకాని ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలతో పాటు వివిధ గ్రామాల కార్యదర్శులు, సొసైటీ చైర్మెన్‌లు, మాజీ సర్పంచులు, సామాన్య పౌరులు కూడా పాల్గొన్నారు.



సోనూసూద్ చారిటీ ద్వారా ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

శరీరంలో కాల్షియం తక్కువై కాళ్లు కోల్పోయిన వ్యక్తికి సోనూసూద్ చారిటీ సభ్యులు అండగా నిలిచి ఆదుకున్నారు. సూర్యాపేట జిల్లా సింగిరెడ్డిపాలెంలో నివసించే ఆకుల రాజుకు శరీరంలో కాల్షియం తక్కువగా ఉండడంతో కాళ్లు పడిపోయి మంచానికే పరిమితమ య్యాడు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న సోనూసూద్ చారిటీ సభ్యులు, యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి సోమ వారం బాధితుడిని స్వయంగా పరామర్శించి తక్షణ సాయం కింద రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన బాలీవుడ్ యాక్టర్ సోనూసూద్.. చారిటీ సభ్యులకు బాధితుడు ధన్యవాదాలు తెలిపారు

ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

- వివిధ శాఖలకు సంబంధించి 48 అర్జీలు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన మొదటి ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తంగా 48 ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజారాణిలు ఈ దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ శాఖకి సంబంధించి 18, డీఆర్‌డిఓకు సంబంధించి 04, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన 05, ఇతర శాఖలకు సంబంధించినవి 21.. మొత్తంగా 48 అర్జీలు అందినట్టు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా, జిల్లాలో ప్రారంభం



కాని అభివృద్ధి పనులు, ఎన్ఆర్‌జిఎస్ పనులు, పెండింగ్లో ఉన్న పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రారంభోత్సవాలు ఫౌండేషన్ స్టోన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండల ప్రత్యేక అధికారులు విధిగా తనిఖీలు చేయాలన్నారు. ఆదర్శ పాఠశాల పనులు ఫోటోలు తీసి పంపించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. తనిఖీలు నిర్వహించేటప్పుడు జరిగిన పనులు మిగిలి ఉన్న పనులు బడ్జెట్ వివరాలు సమర్పించాలన్నారు. ఇంకా పనులు మిగిలి ఉంటే అమ్మ ఆదర్శ పాఠశాలలో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్సు, కరెంటు వంటి అత్యవసరమైన పనుల గురించి పూర్తి చేయాలన్నారు. ఈనెల 12న బడులు పునఃప్రారంభం అవుతున్నాయని.. ప్రారంభం రోజు నుంచి విద్యార్థులు కొత్త యూనిఫామ్‌లు కొత్త పుస్తకాలను విధిగా అందించాలన్నారు . ప్రతీ గ్రామంలో స్కూలు ప్రారంభోత్సవం నాడు ప్రజా ప్రతినిధులు,అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలలో కొత్తగా చేరే విద్యార్థులకు వినూత్న స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించినట్లు ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు. ప్రతీ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలు పాటించే విధంగా చర్యలు తీసుకో వాలని హెచ్ఓడీలను ఆదేశించారు. అధికారిక కార్యక్ర మాలు, సమావేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞల ను అమలు చేయాలన్నారు. మండలాలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏకగ్రీవంగా బ్రాహ్మణ సమాజ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ జహీరాబాద్ శాఖ కార్యావర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను జిల్లా అధ్యక్షులు సురేష్ జోషి ఆధ్వర్యంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమా చంద్రకాంత్, జిల్లా ముఖ్య సలహాదారు రాధా కృష్ణమూర్తిశర్మల పర్యవేక్షణలో నిర్వహించగా జహీరాబాద్ కార్యా వర్గానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాజ్‌కుమార్ దేశ్‌పాండే, బాల్ చందర్ జోషిలు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పునీత్ దీక్షిత్, కృష్ణ రావు కులకర్ణి, డాక్టర్ వెంకట్ రమణ, గౌరవ సలహాదారులుగ డాక్టర్ శేషు పద్మనాభరావు, శ్యామ్ రావు కుల్కర్ణి, మద్రి రమేష్ కుల్కర్ణి, మాణిక్ రావు జోషి, సహాయ కార్యదర్శులుగా ఎస్. పరమేశ్వర్ అయ్యర్, విజయ్ కుమార్ కుల్ కర్ణి, ప్రచార కార్యదర్శి గా జె శ్రీనివాస్ శాస్త్రి లు ఎన్నికయ్యారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యులుగా అనంత్‌రావు కులకర్ణి, నారాయణ అయ్యర్, రాఘవేందర్ కులకర్ణి, కార్యవర్గ సభ్యులుగా మురళి అయ్యర్, భగవాన్ కులకర్ణి, వెంకట్ కులకర్ణి, వెంకట్ జోషి, కంచర్ల రాం ప్రసాద్, జగదీశ్వర్ కులకర్ణి, వసంత్ రావు, కిరణ్ పురోహిత్, మహేష్ జోషి, శంకర్‌రావు, అనంత్‌రావు కులకర్ణి, రమేష్ భట్‌లు ఎన్నికయ్యారు.

మహిళా కార్యవర్గం ఎన్నిక..

మహిళా కార్యవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సరస్వతి కులకర్ణి, అఖిలా జోషి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా భవాని కులకర్ణి, ఉపాధ్యక్షులుగా నర్మదా దేశ్‌పాండే, గాయత్రి అయ్యర్, మంజులా కులకర్ణి, న్యాయ సలహాదారులుగా జె.ఉమారాణి, గౌరవ సలహాదారులుగా డాక్టర్ సౌమ్య, హేమలత, వరలక్ష్మి, విజయలక్ష్మి, కార్యనిర్వాహణా అధికారులుగా కె. కవిత జోషి, విజయలక్ష్మి, కార్యదర్శి గా గాయత్రి జోషి, కార్యవర్గ సభ్యులుగా మంగళ అయ్యర్, సువర్ణ, సుధా రాణి, శృతి జోషి, పుష్ప కులకర్ణి, పుష్ప జోషి, మంజులా జోషి, ఆశ కులకర్ణి, వర్ష కులకర్ణి, కవిత జోషిలు ఎన్నికయ్యారు. కాగా ఎన్నికైన నూతన కార్యవర్గంతో జిల్లా నాయకులు ప్రమాణ స్వీకారం చేయించారు.

సాదాసీదాగా సర్వసభ సమావేశం

- ధరణి సమస్యలకు పరిష్కారం చూపండి
- డిప్యూటీ తహసీల్దార్‌ను నిలదీసిన సభ్యులు

నవతెలంగాణ-మునిపల్లి

ధరణి పోర్టల్‌లో పలు సమస్యల వల్ల రిజిస్ట్రేషన్లు జరగడం లేదని, అందుకు వాటి సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ కృపానందంను మండల సభలో సభ్యులు నిలదీశారు. మండల కేంద్రమైన మునిపల్లి ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎంపీపీ శైలజ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ వల్ల పౌతి మార్పిడీలు జరగడం లేదని, పల్లెల్లో రైతులు తమ దృష్టికి తీసుక వచ్చారని ఎంపీటీసీ పాండుతోపాటు పలువురు సభ్యులు సభలో ప్రస్తావించారు. అందుకు డిప్యూటీ తహసీల్దార్ స్పందించి ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తానని సభలో చెప్పారు. అలాగే గత ప్రభుత్వంలో పని చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఎందుకు రావడం లేదని, వాటిని సంబంధించి పనులు ఏమైనా చేయలేదా.. అన్ని పూర్తి చేశాము కదా.. అంటూ జెడ్పీటీసీ పైతర మీనాక్షి



సాయికుమార్, ఎంపీపీ శైలజ శివశంకర్‌లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ మధుకర్‌ను ప్రశ్నించారు. అందుకు ఏఈ స్పందిస్తూ గతంలో పని చేసిన ఏఈ మొగులయ్యకు తెలుసునని, ఆయన తనకు రికార్డు ఇవ్వలేదని బదులు సమాధానం ఇచ్చారు. ఈవిషయంలో జడ్పీటీసీ స్పందిస్తూ.. ప్రభుత్వం మారినంత మాత్రాన పనులకు బిల్లులు ఆపడం ఎంత వరకు సమంజసమని, చేసిన పనులకు బిల్లులు అడుగుతున్నాము తప్ప.. చేయని పనులకు అడగడం లేదని, ఈ విషయంలో జిల్లా అధికారులు స్పందించి బిల్లులు వచ్చేలా చూడాలని సభలో వివరించారు. అదే విధంగా పంటలకు సంబంధించి బీమా ప్రభుత్వం భరిస్తుందని, అందుకు ఏఈఓల వద్ద వెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేయించు కోవాలని రైతులకు సూచించారు. వానకు దెబ్బతిన్న, వర్షం పడకున్నా.. పంటలకు భీమావర్తిస్తుందన్నారు. అలాగే మిషన్ భగీరథ కు సంబంధించి నల్లా కనెక్షన్లు లేక నీరు వృథాగా పోతుందని, ఈ విషయంలో ఆ శాఖ ఏఈ అంగద్ కుమార్‌ను ఎంపీపీ శైలజ శివశంకర్ ఆదేశించారు. ఇందులో భాగంగా ఎంపీటీసీల పదవి కాలం జూలై 3వ తేదీ ముగుస్తున్న సందర్భంగా ఈ మండల సభ చివరి సభ కావడంతో ఐదేళ్ల పాలనలో చేసిన పలు అభివృద్ధి, సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎంపీడీఓ డాక్టర్ హరినందన్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గైహాజరు అయిన రోడ్డు భవనాల శాఖ, ఆబ్కారీ శాఖ, మత్స్య శాఖలకు నోటీసులు జారీ చేస్తామని ఎంపీడీవో అన్నారు. ఈసమావేశంలో ఆయా శాఖ అధికారులు శివకుమార్, ప్రశాంత్, సంతోష్ కుమార్, బాగయ్య, దశరథ్, యాదగిరి, శైలజ, అఖిల, సందీప, సభ్యులు పాండు, శివకుమార్, రేణుక, లక్ష్మి, విజయ, రాధాబాయి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-మనూర్

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందుతున్నదని ఎన్‌జి హుక్రాన ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎమ్ అక్బర్ అన్నారు. సోమవారం మూడోరోజున బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లోనూ ఇంగ్లీష్ మీడియం బోధన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని.. కార్పొరేట్స్‌కు ధీటుగా విద్యాబోధనను అందిస్తున్నదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం లాంటి సదుపాయాలనూ కల్పిస్తున్నదన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-కల్హేర్

మానసిక స్థితి సరిగా లేని ఓ వ్యక్తి నెలరోజుల క్రితం ఇంటినుంచి బయటికి వెళ్లి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన నిజాంపేట మండలంలోని కాలువనికుటతాండాలో జరిగింది. ఎస్ఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. కాలువనికుంటతాండా గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్యతాండా గ్రామానికి చెందిన కేతవత్ జైపాల్‌కు మానసిక స్థితి సరిగా లేదు. అతడు నెల క్రితం ఇంటి నుంచి బయటికి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు. అయితే అప్పుడప్పుడు ఇలాగే ఇంటి నుంచి వెళ్లిపోయిన అతడు తిరిగి ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో ఇప్పుడు కూడా అలాగే వెళ్లి ఉంటాడని కుటుంబ సభ్యులు భావించారు. దాదాపు నెల రోజులు కావస్తున్నా తిరిగి రాకపోవడంతో బంధువుల వద్ద, చుట్టు పక్కల గాలించారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య కవిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రేపు పుల్కల్ కూరగాయల మార్కెట్ వేలంపాట



నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే కూరగాయల మార్కెట్ ను ప్రతీయేడు లాగే2024-25 సంవత్సరానికి సంబంధించి తైబజార్ వేలంపాటను రేపు(బుధవారం) నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 11 గంటలకు ఈ వేలంపాట ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని తైబజార్‌ను సొంతం చేసుకోవాలన్నారు.

అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- గ్లాండ్ ఫార్మా సీఎస్ఆర్ నిధులతో ప్రాథమిక

పాఠశాల భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పటాన్‌చెరు

అభివృద్ధి పనుల్లో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో పురాతన పాఠశాలల భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణాలకు కృషి చేస్తున్నామని.. ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి గ్లాండ్ ఫార్మా పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని డీఎస్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో గ్రాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల రూపాయల అంచనాలయంతో నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం విద్యారంగం అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు



1100కు పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడం జరిగిందని తెలి పారు. పటాన్‌చెరులో కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఎడ్యుకేషనల్‌హబ్‌గా తీర్చిదిద్దామన్నారు. తల్లిదండ్రులు నాణ్యమైన విద్య కోసం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సీఎస్ఆర్ హెడ్ రఘురామన్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో కోర్టుకై భవనాల పరిశీలన

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో కోర్టు ఏర్పాటు విషయమై సంగారెడ్డి డిస్ట్రిక్ట్ కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్యామల, సూపరింటెండెంట్ బృందం, జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్, తహసీల్దార్ బిక్షపతి న్యాయవాద బృందం అనువైన భవనం కోసం భవనాలను సోమవారం పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల ఇందిర క్రాంతి పదం భవనాన్ని పరిశీలన చేశారు. కోర్టు ఏర్పాటుకు సంబంధించి సదరు భవనం అనుకూలంగా ఉంటుందని పలువురు స్థానికులు న్యాయవాదులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కోర్టు అధికారుల బృందం కూడా ఈ స్థలం అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ అంశంలో జిల్లా జడ్జి కోర్టు ఏర్పాటుకు సంబంధించిన భవన పరిశీలన తదనంతరం తుదినిర్ణయం ఉంటుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు కానుండడం సంతోషంగా ఉందని



జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు అంజిరెడ్డి, ఏజిపి సత్యనారాయణ, న్యాయవాదులు శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్,శ్రీనివాస్,ప్రభాకర్,స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరం



నవతెలంగాణ-రామచంద్రాపురం

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని భెల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబీ రాజా అన్నారు. భెల్ కమ్యూనిటీ సెంటర్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా జరుగుతున్న సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భెల్ కంపెనీ కమ్యూనిటీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వందల మంది విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ అందిస్తున్నదన్నారు. క్రికెట్, హాకీ, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, బాస్కెటాబల్, వాలీబాల్, డ్రాయింగ్, పెయింటింగ్, అట్లాటిక్స్ మొదలగు క్రీడలలో అనుభవజ్ఞులైన సీనియర్ల చేత విద్యార్థులకు కోచింగ్ను అందించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ సంవత్సరం సుమారు 650 మంది విద్యార్థులు సమ్మర్ కోచింగ్ లో పాల్గొన్నారని తెలిపారు విద్యార్థులు విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలలో సైతం రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, కమ్యూనిటీ సెంటర్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీ రవీందర్, కల్చరల్ సెక్రటరీ శంకరయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతుల ప్రదానం చేశారు. కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

ఈనెల 16న నవాయతన రామశిలా యాత్ర మహోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 16న నవాయతన రామశిలాయాత్ర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి కోరారు. ఫసల్వాది వద్ద గల శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. విద్యాపీఠ నిర్వహణలో 239 ప్రత్యేకతలతో, 23000 విగ్రహాలతో సుమారు 6000 ఏండ్లు స్థిరంగా దృఢంగా నిలిచే కేవలం ప్రకృతిక పదార్థాలతో నిర్మితమవుతున్న అరుదైన ఏకైక నిర్మాణం మహామేరు అని అన్నారు. పంచాయితన దేవాలయాల్లో భాగంగా ప్రధాన దేవాలయానికి ఈశాన భాగంలో వేసర పద్ధతిలో శ్రీ నవాయతన శ్రీరాముని భవ్య దేవాలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. సీతా, లక్ష్మణ, భరత, శత్రఘ్న, హనుమాన్, సుగ్రీవ,అగంధ,విభీషణ, జాంబవంత, సహితుడైన శ్రీరామచంద్రమూర్తిని ఏక కృష్ణ శిలలో నిర్మాణం చేయడం జరుగుతుంద న్నారు. కెఎస్ఆర్ గ్రానైట్స్ కొండాయపాలెం వారి సంపూర్ణ సహాయ సహకారాలతో అత్యంత అరుదైన 18 అడుగుల పొడవు 7 అడుగుల వెడల్పు పది అడుగుల ఎత్తుగల భారీ శిలా లభ్యమైనదన్నారు. పరివార రామ స్వరూపమైన శిలను భక్తి ప్రపత్తులతో.. వేదస్వర నాదస్వర వార్కరి భజన మేలవిం పుతో వేల మంది మహిళా భక్తులు శిలాభిషేక ద్రవ్యాల కళాశాలను శిరస్సుపై ధరించి, సాంప్రదాయ నృత్య గీత వాద్య తాళనాద పురస్సర ప్రదర్శనలతోవివిధ గ్రామాల భజన ద్వారా 13 కోట్ల రామ నామాన్ని పలుకుతూ అత్యంత వైభవంగా రామ శిల శోభాయాత్ర ఈనెల 16న జరుగుతు ందన్నారు. వయో, లింగ భేదం లేకుండా సాంప్రదాయ దుస్తులు ధరించి ఈ యాత్రలో అత్యధికంగా భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠ సభ్యులు తోపాజి అనంతకిషన్, ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో జయశంకర్ బడిబాట

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేగుంట గ్రామ పంచాయతీ ఈఓ నాగభూషణం గౌడ్ ఉపాధ్యాయులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని, డిజిటల్ తరగతులు, కంప్యూటర్ విద్య, నాణ్యమైన విద్యా ఉచిత నోట్ పుస్తకాలు, ఉచిత పుస్తకాలు అందిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సుమతి, చల్లా లక్ష్మణ్, రాజేశ్వర్, మనోహర్, సుధాకర్ రెడ్డి, రేఖ, చక్రధర్ శర్మ, గ్రామపంచాయతీ సిబ్బంది, లింగం స్వామి, అంగన్వాడి టీచర్లు రేణుక, సుగుణ తదితరులు పాల్గొన్నారు....

అంగన్ వాడి స్కూల్‌లో విద్యార్థులను చేర్పించిన ఎంఈఓ

నవతెలంగాణ-చిలిపిచెడ్



బడిబాట కార్యక్రమంలో భాగంగా చిలిపిచెడ్ మండల కేంద్రం అంగన్ వాడిలో మండల విద్యాధికారి బుచ్య నాయక్ విద్యార్థులను చేర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బుచ్య నాయక్ మాట్లాడుతూ అంగన్ వాడి స్కూల్లో విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం, గుడ్లు, విద్యార్థులకు ఆడుకునే వస్తువులు, ఆటపాటలు ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంతోషిమాత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీను బాబు, ఆదినారాయణ, సిఆర్పి రాజశేఖర్, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బడిబాట విజయవంతానికి పల్లె నిద్ర

వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్



బడిబాట విజయవంతానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అధికార యంత్రాంగం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఉన్న మహిళా ఉద్యోగులకు వెసులుబాటు కల్పిస్తూ ప్రత్యేక అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న గ్రామ, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి ఆయా గ్రామ, మండల జిల్లా స్థాయిల్లో పల్లెనిద్ర చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బడి బాట విజయవంతానికి పల్లె నిద్ర చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం జక్కపల్లి గ్రామంలో సోమవారం రాత్రి పల్లె నిద్ర చేయనున్నట్లు తెలిపారు. చదువు చాలా ఉన్నతమైనదని, చదువుకోవడం వల్ల మానసిక పరిపక్వత సాధించవచ్చన్నారు. చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో విద్య కోసం చైతన్యం చేసి, బడీడు పిల్లలందరి బడిలో చేర్పించాలని, ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామంలో ఉన్న గడపగడపకు తిరిగి విద్యా యొక్క గొప్పతనాన్ని బోధిస్తూనే విద్యార్థులను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా గ్రామ, మండల, అధికారులు కచ్చితంగా 100 ఇండ్లను సర్వే చేసి బడీడు పిల్లలను బడికి పంపించేలా విద్యార్థుల తల్లిదండ్రులు ఒప్పించాలన్నారు. పల్లె నిద్రలో భాగంగా అధికారులు సోమవారం రోజు రాత్రి పల్లెకు చేరుకొని నిద్ర చేసి, మంగళవారం పొద్దున గ్రామంలో ఉన్న గడపగడపకు తిరుగుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కల్పిస్తారన్నారని తెలిపారు.

బుక్స్, యూనిఫాం అమ్మకాలపై జీవో జారీ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్

నవతెలంగాణ-మెదక్



మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్లో బుక్స్, యూనిఫామ్ అమ్మకుండా ప్రభుత్వ నామ్స్ జీవో జారీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిల్లాలో ఉన్న ప్రైవేట్ స్కూల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్మకుండా హైకోర్టు జారీ చేసిన జీవోను జిల్లాల్లో జారీ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రైవేట్ స్కూళ్ళలో యూనిఫార్మ్, బుక్స్ అమ్మితే గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే అర్హత లేని టీచర్లను పెట్టి క్లాసులు బోధిస్తున్న స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మనోహరాబాద్‌లో బీజేపీ సంబరాలు

నవతెలంగాణ-మనోహరాబాద్



దేశ ప్రదాన మంత్రిగా మోదీ మూడవ సారి బాధ్యతలు చేపట్టినందుకుగాను మనోహరాబాద్ మండల కేంద్రంలో సోమవారం మిఠాయిలు తినిపంచుకుంటూ సబరాలను చేపట్టారు. అలాగే రాష్ట్రానికి రెండు మంత్రి పదవులను కేటాయించడంపై బీజేపి శ్రేణులు సంబరాలను చేసుకున్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను ప్రమాణ స్వీకారం చేయించడంతో మండల కేంద్రంలో బీజేపి శ్రేణులు మిఠాయిలను తినిపించుకుంటూ సంబరాలను చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరెందర్‌చారి, బీజేవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి అజయ్‌కుమార్, మండల ప్రదాన కార్యదర్శులు శ్రీకాంత్, వెంకట్‌గౌడ్, ఐలయ్య యాదవ్, లక్ష్మన్ సింగ్, శ్రీశైలం, ప్రవీణ్, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజావాణికి వచ్చే ఆర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

ప్రజావాణికి వచ్చే ఆర్జీలను ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 91 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో భూ సమస్యలపై 30, పెన్షన్ కోసం 10, డబుల్ బెడ్ రూమ్ కోసం 3, ఉద్యోగం కొరకు 2, ఇతర అంశాలపై 46 ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ మళ్లీ రాకూడదని, అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ స్కూలు ముద్దు

నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగుతుంది ప్రధానోపాధ్యాయుడు రామాగౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రైవేటు స్కూలు వద్దు ప్రభుత్వ స్కూలు ముద్దు, నాణ్యమైన విద్య ప్రభుత్వ స్కూల్లోనే కొనసాగుతుందని మంగళపర్తి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామాగౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధి మంగళపర్తి గ్రామంలో ఐదో రోజు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి బడీడు పిల్లలను బడిలో చేర్పించడానికి ఇంటింటా తిరిగి పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు ఉన్నతమైన చదువులు చదువుకొని ప్రభుత్వం పెట్టిన పరీక్షల్లో ఉత్తీనులై మంచి నైపుణ్యమైన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన జరుగుతుందన్నారు. బడీడు పిల్లలు బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాములు అర్జున్ సీతారాం అంగన్వాడి టీచర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయాలి

- నిబంధన ప్రకారం ఇసుక రవాణా చేయాలి
- ఇసుక వ్యాపారులను ఉపేక్షించవద్దు
- శాంతి భద్రతలను పరిరక్షించాలి, ట్రాఫిక్ సమస్యలు రానీయద్దు
- ఎరువులు విత్తనాల కొరత లేకుండా చూడాలి
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్





నవతెలంగాణ - మెదక్

అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో అటవీ, పోలీసు, వ్యవసాయ, హార్టికల్చర్, కో-ఆపరేటివ్, మెప్మ, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి, మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ, మత్స్యశాఖ, మున్సిపల్, మైన్స్, సివిల్ సప్లై, ఎక్సైజ్, విద్య విద్యుత్, పారిశ్రామిక, కాలుష్యం, లేబర్, పంచాయతీ, ఆర్ అండ్ బి, డిఆర్డిఓ వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి, రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అందించడంలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారుల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ.. వానాకాలం మొక్కలు నాటడం లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని, మెదక్ నియోజకవర్గాన్ని పూలు, పండ్ల, ఔషధ మొక్కలతో ఆహ్లాదంగా తయారు చేయాలన్నారు. పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడుతూ శాంతిభద్రను పరిరక్షించాలని, ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని, అక్రమ ఇసుక తరలింపు పై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇసుక వ్యాపారం చేసే వారి మీద చర్యలు తీసుకోవాలని, పేదవారు సాధారణ వ్యక్తులు గృహ నిర్మాణం కోసం ఇసుక తరలించే వారి మీద కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించే వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండాలని, ఎరువులు విత్తనాల కొరత రానీయ వద్దని, విత్తనాల కొరత ఎరువుల కొరత ఉంటే అధికారులు తనను డైరెక్టుగా మాట్లాడవచ్చన్నారు. నియోజకవర్గ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

హార్టికల్చర్ శాఖపై మాట్లాడుతూ హార్టికల్చర్ శాఖను అభివృద్ధి పరచాలని జిల్లా రైతులకు హార్టికల్చర్‌లో ఉన్న మెలకువలు తెలపాలని, వ్యవసాయంలో ఆధునికత జోడించి అదనపు ఆదాయాలు ఏ విధంగా సంపాదించాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

సహకార సంఘాలపై మాట్లాడుతూ సహకార సంఘాలు బలోపేతం కావాలని సహకార సంఘాలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు.

మెప్మా శాఖపై మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం సమున్నత స్థానం కల్పిస్తుందని, మహిళా సాధికారత తమ ప్రభుత్వ ధ్యేయమని, మహిళా సంఘాలకు రుణాలు అందించడంలో శాఖ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖపై మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉపాధి అవకాశాలు లభించాలని , ఎస్సీ ఎస్టీల అభివృద్ధి తమ ఎజెండా అని, ఎస్సీ ఎస్టీలకు సమున్నత స్థానం కల్పించబడుతుందని తెలిపారు. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ పై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు పౌష్టికాహారం అందించాలని పిల్లల మానసిక స్థితిని మెరుగుపరచడం కోసం అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

మత్స్య శాఖపై మాట్లాడుతూ మత్స్య శాఖ బలోపేతం చేయాలని, దీనిపై ఆధారపడిన కుటుంబాలకు అనేక రకాల కార్యక్రమాలు అందించాలన్నారు. మున్సిపల్ శాఖ అధికారులతో మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీరు సమస్య రావద్దని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎలాంటి సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఫాగ్‌ను ఎక్కువసార్లు కొట్టాలని పట్టణంలో దోమల బెడద రాకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని మున్సిపల్ పరిధిలో ఉన్న చెరువుల సుందరీకరణ చేయాలని, సుందరీకరణ చేసిన చెరువుల్లో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని, కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షించాలని కోతులకు, కుక్కలకు హాని జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

నిబంధనల మేరకే ఇసుక రవాణా చేయాలి

మైనింగ్ శాఖ అధికారులతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని, ఇసుక వ్యాపారులని ఉపేక్షించొద్దని పేద మధ్య తరగతి కుటుంబాలు సొంత గృహ నిర్మాణాల కోసం ఇసుక రవాణాను చేస్తే సరైన దరఖాస్తు చూపిస్తే కేసులు చేయొద్దన్నారు. సివిల్ సప్లై అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతూ గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలపై గట్టి నిఘా పెంచాలని, వాటిని సప్లై చేసే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. విద్యాశాఖ పై మాట్లాడుతూ నియోజకవర్గంలోని పాఠశాలలో ఏకరూప దుస్తులు పుస్తకాలు నాయనమైన భోజనం అందించి ఈ సంవత్సరం మంచి ఫలితాలపై దృష్టి సారించాలన్నారు. కాలుష్య నియంత్రణ అధికారులతో మాట్లాడుతూ కాలుష్య నిర్మూలించాలని ప్రజలు కాలుష్యం బారిన పడకుండా చూడాలన్నారు. లేబర్ శాఖ అధికారులతో మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని ఎక్కడ చిన్న పిల్లలు పనిచేసిన ఉపేక్షించొద్దని బడిడు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఏ సమస్య రాకుండా చూడాలని త్రాగునీరు ,పరిశుభ్రం దోమల నివారణ, చేయాలని పల్లెలను ఆదర్శవంతంగా తయారు చేయాలన్నారు. ఇతర శాఖ అధికారులతో మాట్లాడుతూ గొర్రెలు కొనుగోలు కోసం డబ్బులు ఇచ్చిన వారికి తిరిగి వాపస్ చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు గడపగడపకు అందించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న రాత్రి పగలు తేడా లేకుండా కలిసి పనిచేసి ఆదర్శ నియోజకవర్గంగా మెదక్ ను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్డిఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-మనోహరాబాద్



నిర్మాణంలో ఉన్న గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మనోహరాబాద్ మండలంలోని రామాయిపల్లిలో జెడ్పీ నిధులు పది లక్షలు మంజూరు కాగా నిర్మాణం నిలకడగా జరుగుతుంది. భవన నిర్మాణ పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే భవనానికి ఇంకా ఐదు లక్షల నిధులు అవసరమున్నట్లు గౌడ కమ్యూనిటీ సభ్యులు అడగడంతో నిధులు ఇస్తామని, కానీ త్వరగా పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేశారని తెలిపారు. కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా పాఠశాలలో ఎలాంటి అసౌకర్యం ఉండకూడదని విద్యార్థులకు త్రాగునీటి సమస్య లాంటి సమస్యలు ఉండకూడాదని సూచించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలోనే మంచి నాణ్యమైన విద్య ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈ పీఆర్ మధు, గౌడ సంఘం నాయకులు పాండుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు రతన్‌లాల్, ఆఫ్సర్ పాల్గొన్నారు.

ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

జిల్లాలో 180 బస్సులు గాను 80 బస్సులకు మాత్రమే ఫిట్నెస్

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్

నవతెలంగాణ-మెదక్



ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. జిల్లాలో 180 స్కూల్ బస్సులు ఉండగా 80 బస్సులకు మాత్రమే ఫిట్నెస్ ఉందని, మిగితా 100 బస్సులను ఫిట్నెస్ లేదని తెలిపారు. గత నెల 15వ తేదీన ముగిసిన ఫిట్నెస్ గడువులోగా 180 బస్సులు గాను 80 బస్సులు ఫిట్నెస్ చేయించారని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ యజమాన్యల పై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తున్నాయని, 2014 సంవత్సరంలో మాసాయిపేట వద్ద స్కూల్ బస్సును రైలు ఢీకొన్న ఘటనలు ఉన్నప్పటికీ ఇంకా బడా కార్పొరేట్ స్కూల్ యజమాన్యాలు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. రోడ్ల పై 100 బస్సులు ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్నాయన్నారు. డ్రైవర్‌కు ఉండాల్సిన నిబంధనలు లేకుండా అవగాహన లేని వారికి డ్రైవర్‌గా చేర్చుకుంటున్నారని, నెంబర్ ప్లేట్ లేకుండా బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. స్కూల్ విద్యార్థుల నుంచి అనేక ఫీజులు తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాంటి ప్రైవేట్ స్కూళ్ళ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఈ అంశమై పర్యవేక్షించాలన్నారు.

భవిష్యత్తుకు బాట..బడిబాట

నవతెలంగాణ-బెజ్జంకి



పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట..బడిబాటని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాద్యాయుడు శ్రీనివాస్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మేకల పద్మ,దాచారం ఉపాధ్యాయులు సిద్ధిరాములు, తిరుపతి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వంద శాతం అక్షరాస్యత లక్ష్యంగా పని చేయాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



మెదక్ జిల్లాలో 100 శాతం అక్షరాస్యతలో నిలపడంలో అధికారులు భాగస్వామ్య కావాలని పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభంకానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రతి ఒక్కరికి 15 సంవత్సరాల వయసు నిండిన వారి నుంచి ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలన్నారు. జిల్లాలో గతంలో ఉన్న అక్షరాస్యత కంటే మెరుగైన అక్షరాస్యత నమోదు చేసి రాష్ట్రంలో అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. దీనికోసం గ్రామస్థాయిలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని, గ్రామ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తికి చదవడం, రాయడం రావాలన్నారు.

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

పాఠశాలలు ఈ నెల 12వ తేదిన పున: ప్రారంభం నాటికి పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాలలో అన్ని పనులు పూర్తి చేయాలని, పాఠశాలలో ఉన్న స్టాక్‌ను చెక్ చేసుకోవాలని పాడై పోయిన స్టాక్‌లు ఏమైనా ఉంటే తీసేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏక రూప దుస్తులు కుట్టడం పూర్తిచేయాలని, 12వ తేదీన పాఠశాల విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ త్వరగా అందించాలన్నారు. పాఠశాలలో త్రాగునీరు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని, అంగన్వాడీలలో కొత్త విద్యార్థులను నమోదు చేసుకోవాలన్నారు. అంగన్వాడి పాఠశాల పూర్తయిన విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలన్నారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా విద్యాధికారి రాదాకిషన్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనీ మాఫియా మీడియా మద్యం గెలిచింది

ధర్మ సమాజ్ పార్టీ. రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు

నవతెలంగాణ-మిరుదొడ్డి



దేశంలో అగ్రవర్ణాలు గెలిచాయి. బీసీ,. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అగ్రవర్ణ పేదలు ఓడిపోయారని ధర్మ సమాజ్ పార్టీ. రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు అన్నారు. దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో భాగంగా ఫలితాలపరంగా చూస్తే మళ్లీ అగ్రవర్ణ రాజకీయ పార్టీలు గెలిచాయన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులైన అగ్రవర్ణ రాజకీయ పార్టీలు అనేక అందమైన అబద్ధాలతో, అలవి కాని హామీలతో బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ అగ్రకుల పేదలను మనీ, మాఫియా,మీడియా, మద్యంతో మభ్యపెట్టారన్నారు. ఓటు యొక్క ప్రాధాన్యతను, సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం అనే నినాదాన్ని విస్తృత ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఓట్లతో మమ్మల్ని ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన ప్రసన్న, పరమేశ్వరి, డి.బి.రాజు జిల్లా ఉపాధ్యక్షుడు చందు, దుబ్బాక మండల అధ్యక్షులు అనిల్, కనకమల్లేశం, మహేష్, ప్రవీణ్, చిన్నలి పాల్గొన్నారు.

నేడు గజ్వేల్ పట్టణంలో విద్యుత్ సరఫరాలు అంతరాయం

నవ తెలంగాణ -గజ్వేల్

విద్యుత్ లైన్‌లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో ఈ నెల 11, మంగళవారం రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని గజ్వేల్ విద్యుత్ శాఖ ఏఈ మారుతి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని తూప్రాన్ రోడ్డు, తిరుమల థియేటర్ ఏరియా, సంగాపూర్ రోడ్డులో ఉదయం 6 గంటల నుంచి 8:45 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. అనంతరం చేగుంట రోడ్డు, సంగుపల్లి, తూప్రాన్ రోడ్డులో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఏఈ కోరారు.

వైద్య కళాశాల అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారించాలి

ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని ఏ ఐ వై ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ సోమవారం డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా విద్యార్థులకు వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో 1.40 లక్షల మంది నీట్ పరీక్షను రాసిన విద్యార్థుల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో విద్యా భవిష్యత్ ను కోల్పోయే విద్యార్థులకు బాసటగా నిలబడలన్నారు .ఈ సారి నీట్ పరీక్షలో పేపర్ లీక్ అయ్యిందని, భారీ స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ పరీక్షలో కొన్ని కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరిగినట్లు అనుమానం వ్యక్తం అయిందన్నారు. హర్యానాలో ఓ పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో మాస్ కాపీయింగ్ జరిగిందన్న ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తున్నాయన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలు నీట్ యుజి పరీక్షలో అవకతవకలకు పాల్పడినట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, నిపుణులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

ఘనంగా ర్యాగటమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ-రాయపోల్

దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామంలో సోమవారం ర్యాగటమ్మ జాతర ఉత్సవాలకు భక్తులు పోటెత్తారు. ఇందులో భాగంగా రెండు రోజుల నుండి అమ్మవారు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బోనం తీసి అమ్మవారికి సమర్పించారు. ఈ ఉత్సవాల్లో శేరిపల్లి బందారంతో పాటు నర్సంపేట, దౌల్తాబాద్ పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జోడు నవీన్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ స్వప్న జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘునందన్ రావు విజయం పట్ల హర్షం

బిజెపి మండల సోషల్ మీడియా అధ్యక్షులు బాలకృష్ణ

నవతెలంగాణ-రాయపోల్

మెదక్ ఎంపీగా మాధవనేని రఘునందన్ రావు గెలుపు పట్ల బీజేపీ మండల సోషల్ మీడియా అధ్యక్షులు అరికెల బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను చిత్తు చేసి మెదక్ ఖిల్లా పై బీజేపీ జెండాను ఎగురవేసామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా గులాబీ అడ్డలో గులాబీ వాడిపోయిందని, కమలం మాత్రం వికసించిందన్నారు. బిజెపి పార్టీ కోసం పార్టీ శ్రేణుల కోసం పార్టీ నాయకత్వ అడుగుజాడల్లో నడుస్తున్న మాధవనేని రఘునందన్ రావును గెలిపించడం పట్ల మెదక్ పార్లమెంట్ ప్రజలకు అరికెల బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం ఎంపీగా మాధవనేని రఘునందన్ రావు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తాడని అన్నారు. దేశ భవిష్యత్ తీర్చిదిద్దే మోడీ నాయకత్వంలో మన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పలుపంచుకుంటారని అన్నారు. దేశ ప్రజల రక్షణకే బిజెపి కవచంలా ఉందన్నారు. ఎంపీ మాధవనేని రఘునందన్ రావు నాయకత్వంలో మన మెదక్ పార్లమెంటు నియోజక వర్గాన్ని రఘునందన్ రావు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని అన్నారు .

విత్తన షాపులను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలో ఉన్న పలు విత్తన షాపులను సోమవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలి విత్తనాలు, లూజు విత్తనాలను అమ్మకూడదని తెలిపారు. అమ్మిన యెడల పీడీ యాక్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీల్లో ఏడీఏ టి.రాధిక, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండీ.అఫ్రోజ్, కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి త్రాగు నీరందించాలి



నవతెలంగాణ-నంగునూరు

మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి త్రాగు నీరందించాలని ఆ పథకం ఏఈ నర్సింగరావు సూచించారు. సోమవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో త్రాగు నీటిపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో మళ్ళీ సర్వే చేపట్టిందన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో పుల్లూరి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు ఐపీసీ పుల్లూరు శివకుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వాసవి యూత్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ సపోర్టింగ్ ఆఫీసర్ పుల్లూరు శశాంక్, వాసవి క్లబ్ యూత్ అధ్యక్షులు అర్వపల్లి హరికిరణ్, దుర్గయ్య, పుల్లూరి భవ్యశ్రీ, బుక్క శివ సంతోష్, తోట మణి పవన తదితరులు పాల్గొన్నారు.

కొట్యాలలో మల్లిఖార్జున ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం కొట్యాల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. కోట్యాల తాజా మాజీ సర్పంచ్ గణేష్ ఆహ్వానం మేరకు ఈ వార్షికోత్సవంలో గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, సిద్దిపేట జిల్లా యూత్ ప్రెసిడెంట్ సంతోష్, అధ్యక్షులు విష్ణు, కొట్యల వార్డ్ మెంబర్ కుమార్, కొమరవెల్లి ప్రభాకర్, ఉప్పల రఘువీర్, గంగిశెట్టి భిక్షపతి, ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఇంచార్జి మండల విద్యాధికారి ఎస్.యాదవ రెడ్డి చెప్పారు. మండల వనరుల కేంద్రం లో మండలం లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు ఉచిత పాఠ్యపుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. బడిబాటలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు హై స్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం రవీందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తహసీన్ సుల్తానా, ఎంఐఎస్ రజిత, సీసీఓ మధుసూదన్, సీఆర్పీలు పెంటయ్య, రేణుక, మోహన్ బాబు, అశోక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహానికి మించింది ఏదీ లేదు



నవతెలంగాణ-మద్దూరు

స్నేహానికి మించింది ఏదీ లేదని సలాక్ పూర్ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సలాక్‌పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2008-2009 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్ననాటి స్నేహితులు ఒక్క తాటిపై నిలబడి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం శుభపరిణామమన్నారు. స్నేహితులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేది స్నేహితుడు మాత్రమేనని ఆయన తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు. శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానం చేసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహితులతో ఉపాధ్యాయులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కుళాయి నీటి వినియోగంపై సర్వేకు సహకరించాలి

- కోహెడ పంచాయితీ కార్యదర్శి దెవేందర్



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కుళాయినీటి వినియోగంపై సర్వే నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది, ఆశా కార్యకర్తలకు ప్రజలు సహకరించాలని పంచాయితి కార్యదర్శి దెవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలతో కలిసి ఎస్సీ కాలనీలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటింటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చొరవ తీసుకుందని గ్రామస్థులు ఆధార్, ఫోన్‌నెంబర్‌ను సర్వే చేస్తున్న సిబ్బందికి తెలపాలని కోరారు. కుళాయి నీటిని వృధా చేయవద్దని అలాగే వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కొంకటి అశ్విని, వెల్దండి కవిత, మొగురం పద్మ పొన్నాల పుష్పలత, కారోబర్ తలారి అనిల్, రజినికాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కోహెడ

హుజురాబాద్‌లో రవాణాశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఫిర్యాదును ఎస్సై తిరుపతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తుంటే కావాలనే అక్కసుతో ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలు చేస్తున్నారన్నారు. ఆయనకున్న ఆదరణను చూసి ఓర్చుకోలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పటికైన ఎమ్మెల్యే తన తీరు మార్చుకోవాలని లేనట్లయితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి శ్రీనివాస్, శనిగరం గ్రామశాఖ అధ్యక్షుడు చింతల యాదగిరి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గూడ స్వామి, గ్రామశాఖ ఉపాధ్యాక్షుడు పులి రాజు, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ ప్రెసిడెంట్ గాడిచర్ల సంపత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బందెల బాలకిషన్, బండి రవిందర్, గాజుల వెంకటెశ్వర్లు, చుక్క అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఐమాస్ లైట్‌ల ఏర్పాటు



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల కేంద్రంతో పాటు మండలంలోని వింజపల్లి, ధర్మసాగర్‌పల్లి మోతీరాం తండా, బస్వాపూర్, కాచాపూర్, కూరెళ్ళ, రాంచంద్రాపూర్, వరికోలు, తంగళ్ళపల్లి, శనిగరం, తీగలకుంటపల్లి, గ్రామాలలో 13 ఐమాస్ లైట్లను ఆయా గ్రామపంచాయితీ కార్యదర్శులతో కలిసి సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ముందు ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో మంజూరైన ఐమాస్ లైట్లను ఎన్నికల కోడ్ ముగిశాక ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శులు దెవేందర్‌నాయక్, సుధీర్, శ్రీనివాస్, నాయకులు చేను తిరుపతి, అన్నాడి మధుసూదన్‌రెడ్డి, అన్నాడి లక్ష్మారెడ్డి, గర్రెపల్లి సదానందం, అన్నాడి సంతోష్‌రెడ్డి, రేవోజు శ్రీనివాస్, అక్కరవేని రమేష్, కొమ్ముల శేఖర్‌రెడ్డి, గర్రెపల్లి వేణు, గీకురు శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, కక్కెర్ల దామోదర్, బొలుమల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వానకాలం సాగుకు సిద్ధమవుతున్న కర్షకులు



- భూమిని చనువు చేస్తున్న రైతు

నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో 5.50లక్షల ఎకరాల్లో పంటల సాగు అంచనా వ్యవసాయ శాఖ అంచన వేసింది. అత్యధికంగా 3 లక్షల ఎకరాల్లో వరిసాగు, 2 లక్షల ఎకరాలకు పైగా పత్తిసాగు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఎరువులు, విత్తనాల కొనుగోలులో రైతులు బిజీబిజీగా ఉన్నారు. రైతులు కొనుగోలు చేయగా మరికొంత మంది కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువగా బీటీ పత్తి విత్తనాల కొనుగోలుకి రైతులు ఆసక్తి చూపుతున్నారు.

అత్యధికంగా వరి, పత్తి సాగు

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులు వానకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. రోహిణి కార్తీ తర్వాత వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేసేందుకు దుక్కులు సిద్ధం చేసుకునే పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. దీంతో పాటు ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. వానకాలం సాగుకు సంబంధించి జిల్లాలో వ్యసాయాధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి అంచనా వేశారు. రైతులు పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తారో అంచనా వేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. రోహిణిలో విత్తనాలు వేస్తే పంటలకు ఎలాంటి చీడపీడలు రాకుండా పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతుల నమ్మకం. వరి, పత్తి, మొక్కజొన్న, జొన్న, కందులు, పెసర పంటలకు సంబంధించిన విత్తనాలు ఎంత మేరకు అవసరమో అంచనా వేసుకొని జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎరువులు మాత్రం దశల వారీగా తెప్పించనున్నారు. గజ్వేల్ కేంద్రంగా ఎరువుల రేక్ పాయింట్ ఉండగా సకాలంలో ఎదువులను జిల్లాలోని ప్రధాన పట్టణాలకు సంఫరా చేసుకునే వీలుంటుంది. వానకాలంలో జిల్లా వ్యాప్తంగా 5.50 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేయనున్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేశారు.

విత్తనాల కొనుగోళ్లలో రైతులు బిజీబిజీ

వానకాలం సాగుకు విత్తనాలు కొనుగోలు చేసేందుకు రైతులు దుకాణాల వద్ద బిజీబిజీగా ఉన్నారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో ఎక్కువగా రైతులు పత్తి సాగుకి మొగ్గు చూపుతారు. జిల్లాలోనే అత్యధికంగా గజ్వేల్ డివిజన్లో పత్తి సాగు చేయనుండగా రైతుల డిమాండ్‌కు తగిన పత్తి విత్తన ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే చాలా వరకు విత్తన ప్యాకెట్లను కొనుగోలు చేశారు. వానకాలంలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 5.50 లక్షల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేయనున్నారు. 3 లక్షల ఎకరాల్లో వరి సాగును అంచనా వేయగా, 2 లక్షల ఎకరాల్లో పత్తితో పాటు కందులు, మొక్కజొన్న, పెసర్లు సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేశారు. వానాకాలానికి సంబంధించి యూరియా 279 28.66 2, 42 1601.63 మెట్రిక్ టన్నులు, ఏంవోపీ 687.4 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్ఎ 148.85 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 16767 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులు పంటలకు వినియోగిస్తారని అంచనా వేశారు. రైతులు సాగు చేసే పంటల అవసరాలకు అనుగుణంగా విడతల వారీగా ఎరువులను తెప్పించే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

రైతుల ప్రయోజనాలే ముఖ్యం



ఏడీఏ బాబు నాయక్

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా వానకాలం సీజన్లో అవసరమయ్యే విత్తనాలను అందుబాటులోకి తీసుకొచ్చాం. సాగయ్యే విస్తీర్ణాన్ని బట్టి విత్తనాలు, ఎరువుల కోసం ముందుగానే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. విత్తనాల అమ్మకాల్లో రైతులను మోసం చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న పిఏసీఎస్ చైర్మన్

- ఆత్మ కమిటీ డైరెక్టర్.
- ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు



నవతెలంగాణ-తొగుట

వైద్యరంగంలో అధునాతనమైన పరికరాలతో వ్యాధులను నయం చేస్తున్న తరుణంలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైరా గౌడ్‌లు అన్నారు. సోమవారం మండలంలోని గుడికందుల గ్రామంలో హైదరాబాద్ ఆశ్రయం అండ్ హెూప్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో పలు దీర్ఘ కాలిక రోగాలతో బాధపడుతున్న వారికి రక్త, బిపి, షుగర్, కంటి, దంత, ఎక్స్‌రే, ఇసీజీ పరీక్షలు చేసి వారికున్న రోగ సమస్యలను గుర్తించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమం అండ్ హెూప్ వారు మా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఆధునిక కాలంలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోవద్దని తెలిపారు. గతంలో ఆశ్రయం అండ్ హెూప్ వారు ఉచిత వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. గ్రామాల్లో పూర్తి స్థాయి ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్న ఆశ్రయం అండ్ హెూప్ వారికి, వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ పౌష్టికమైన ఆహారం తీసుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వైద్యులు తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే మందులను తీసుకోవాలని పలు సూచనలు చేశారు. దీర్ఘకాలిక రోగాలు ఉంటే తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆశ్రమం అండ్ హెూప్ వారు మా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయం అండ్ హెూప్ సిబ్బంది, పాస్టర్స్, వైద్యులు, మాజీ సర్పంచ్ గంగనిగళ్ళ మల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మంకాల ప్రవీణ్, రొడ్డ మల్లేశం, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఒంటెల సంపత్ రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, జెల్లా ప్రభాకర్, బైరి సంతోష్ తదితరులు హజరయ్యారు.



జేరిపోతుల మధు అధ్వర్యంలో...

ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకుడు జేరిపోతుల మధు అధ్వర్యంలో మండల కేంద్రంలోని పలువురు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

పెరుకబండలో...

పెరుకబండ గ్రామశాఖ అధ్యక్షుడు క్రావుల తిరుపతి అధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు చిలుముల ఎల్లయ్య, కొడముంజ శ్రావణ్ కుమార్, పోతుల అరుణ్ కుమార్, కార్యకర్తలు మైల రాకేశ్, నవీన్, కొంపల్లి శంకరయ్య, క్రావుల రవి, బోషా సుదర్శన్, రాములు పోచ మల్లయ్య, నారాయణ, గాలిపల్లి శ్రీనివాస్, చిలుముల మోహన్, గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ రాజీ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో బియ్యం అందజేత

ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్ అధ్వర్యంలో చిన్నకోడూర్ మండలం చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులోని వృద్ధాశ్రమంలో 25 కిలోల బియ్యం అందజేశారు.

ప్రజా భవన్‌లో రక్తదాన శిబిరం

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని ప్రజా భవన్ యందు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు మండల కాంగ్రెస్ శ్రేణులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన కాంగ్రెస్ శ్రేణులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సతీమణి అనురాధ అభినందించారు.

ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన వెల్లువలు



నవతెలంగాణ నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 జీపీఏ సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు అభినందనలు వెల్లువెత్తాయి. సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.10 జీపీఏ సాధించిన విద్యార్థులు గట్టు హారిక, పిల్లి శివకుమార్, రేకులపల్లి శృతి, కొలుపుల వైష్ణవి, బందారం వర్ష, సల్లారం దుర్గాప్రసాద్, గెల్లు పవన్, కలకుంట్ల శ్రీనివాస్ లను, తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలి వెల్లారు. పతకాలు, బహుమతులు అందుకున్న విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, కనకయ్య, గణపతి, మన్మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఆనంద రెడ్డి, శివయ్య, గఫూర్, లలితా, రాజ్ కుమార్, నరేందర్ , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

19వ వార్డు అంబేద్కర్ నగర్ చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లు వేయాలి

- సీపీఐ(ఎం) నాయకులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పట్టణం కరీంనగర్ రోడ్డు అంబేద్కర్ నగర్ చౌరస్తా దగ్గర స్పీడ్ బ్రేకర్స్, ట్రాఫిక్ సిగ్నల్ వేయాలని సీపీఐ(ఎం) నాయకులు కొండం సంజీవ్ కుమార్ కోరారు. అంబేద్కర్ నగర్ చౌరస్తాలో దాదాపు 5 వార్డుల ప్రజలు రాకపోకలు జరుపుతారని సిద్దిపేట నుంచి వేములవాడ, కరీంనగర్, పెద్దపల్లి వంటి పలు జిల్లాలకు బస్సులు, ఇతర వాహనాలు కూడా అంబేద్కర్ నగర్ చౌరస్తా నుంచి వెళ్లడం జరుగుతుందిని. రద్దీ అధికంగా మారడం పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని గౌరవ సిద్దిపేట ఆర్అండ్‌బి, మున్సిపల్ కమీషనర్‌లు, చొరవ తీసుకొని ఇట్టి సమస్యని పరిష్కరించాలని సోమవారం వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కుండం సంజీవ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇదే చౌరస్తాలో ట్రాఫిక్ ఇండికేటర్స్ లేనందున ఇద్దరు ఆక్సిడెంట్‌లో మరణించడం జరిగిందన్నారు ఇటీవల కాలంలో కూడా అదే చౌరస్తాలో బైక్ ఆక్సిడెంట్ అయ్యి కాలుకి తీవ్ర గాయాలు అవ్వడం ప్రస్తుతం వర్షాకాలం కావున మునుముందు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోగలరు కోరారు.

దశాబ్దాల కల నెరవేరబోతోంది



నవతెలంగాణ-సిద్దిపేట

గత కొన్నేళ్లుగా పదోన్నతులకు నోచుకోకుండా ఉన్న దశాబ్దాల కళ నెరవేరబోతుందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ, జిల్లా అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ రవూఫ్‌లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ భాషా పండితులు, పీఈటీలను అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ సంఘం పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును ఎట్టకేలకు మూడు సంవత్సరాల తరువాత ప్రభుత్వం అమలు చేస్తున్నందులకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో స్కూల్ అసిస్టెంట్ హెూదా దక్కనున్నదనీ, విద్యాశాఖ అధికారులు పదోన్నతులకు అనుగుణంగా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. సిద్దిపేటలో 191 తెలుగు, 174 హిందీ, ఉర్దూ పండిట్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా, 75 పీఈటీ పోస్టులను పీడీలుగా పదోన్నతులు వస్తున్నట్లు తెలిపారు. ఇందిరానగర్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలోని పండితులను, పీఈటీలను పిలిచి సర్టిఫికెట్ల పరిశీలన చేశారని, ఈ షెడ్యూల్‌ను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, లింగం, శంకర్, నసీరుద్దీన్ పాల్గొన్నారు.

సిద్దిపేట లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట పండింది. 2023-24 సంవత్సరానికిగాను సేవలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలిచిన సిద్దిపేట లైన్స్ క్లబ్ 14 అవార్డులు, ఐదు ప్రత్యేక బహుమతులు అందుకుంది. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320-డి రీజియన్-5 జోన్-1 ఆధ్వర్యంలో ఆదివారం నిజాంబాద్‌లో 2023-24 సంవత్సరముల వార్షిక సేవల బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. క్లబ్ ఆధ్వర్యంలో 11 నెలల కాలంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎందరికో చేయూతనందించిన విషయం తెలిసిందే. మెగా హెల్త్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, రైస్ బ్యాంక్, మహిళా దినోత్సవం, హరితహారం, ఉపాధ్యాయ దినోత్సవం, డాక్టర్స్ డే, డయాబెటిక్ పరీక్షలు, పాఠశాలలో విద్యార్థులకు చేయూత, మారుమూల ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, నిత్యాన్న ప్రసాదం, నిరంతర సేవ కార్యక్రమాలైనా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్, బాడీ ఫ్రీజర్స్, టైలరింగ్ ట్రెనింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ప్రత్యేక బహుమతులు లభించాయి. ఈ అవార్డులను లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మి, వైస్ గవర్నర్లు నగేష్, అమర్నాథ్ రావ్, సూర్యారావుల చేతుల మీదుగా లయన్స్ క్లబ్ సిద్దిపేట అధ్యక్షులు జ్యోతి, కార్యదర్శి నిర్మల దేవి, లయన్స్ ప్రతినిధి జోజిలు అవార్డులను స్వీకరించారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



నవతెలంగాణ-నంగునూరు

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సిద్దిపేట టాస్క్ ఫోర్స్, త్రీ టౌన్ పోలీసులు వెల్లడించారు. సోమవారం తెల్లవారుజామున నంగునూరు నుంచి సిద్దిపేటకు నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన బైరి నరేష్, అప్పీసు సాయి రెండు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసులు వెళ్లి మిట్టపల్లి గ్రామ శివారులో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్, మొరం, మట్టి అక్రమ రవాణా చేసిన, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని వినతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా సీసీ డ్రైనేజీ నిర్మాణం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి తెలిపారు. రహదారి పక్కన ఉన్న స్థలంలో పాత విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేయడానికి నేటి నుంచి 20 రోజుల వరకు రహదారి పక్కన ఉన్న విద్యుత్తు సరఫరాను ప్రతిరోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిలిపివేయాలని, సోమవారం పట్టణ కేంద్రంలోని విద్యుత్తు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపా రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి పట్టణ విద్యుత్ ఏఈ ద్వారా హుస్నాబాద్ విద్యుత్ డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంబాలను షిఫ్ట్ చేయకపోవడంతో మిగతా నిర్మాణ పనులు నిలిచి పోయి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

మాజీ సీఎం ఆశీస్సులు తీసుకున్న బీఆర్ఎస్ నాయకుడు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి క్యాసారం కృష్ణ జన్మదినం సందర్భంగా మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్‌ను కలిశారు. సోమవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. పితృ సమానులైన మాజీ సీఎం కేసీఆర్ కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ కృష్ణను శాలువాతో సన్మానించి సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ నాయకుల నడవడిక గురించి అడిగి తెలుసుకున్నారు.



ఎంపీటీసీలు రాకపోవడంతో సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-మిరుదొడ్డి



గ్రామాలలో ఉన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే, పరిష్కారానికి వేదికగా ఉన్న సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు రాకపోవడం బాధాకరమని ఎంపీపీ గజ్జల సాయిలు అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని మండల కేంద్రంలో ఎంపీపీ గజ్జల సాయిలు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి రావలసిన ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో ఎంపీడీవో గణేష్ రెడ్డి వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సాయిలు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి వచ్చే అవకాశం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన ప్రజాప్రతినిధులే సమావేశానికి రాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

కొమరవెళ్ళి శంకరయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్‌లో సోమవారం నాచారం దేవస్థానం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి నిత్యాన్న దాన సత్రం, వృద్ధాశ్రమం చైర్మన్‌గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కొమరవెళ్ళి శంకరయ్యను రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ కొమరవెళ్ళి శంకరయ్య శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా చిరు సన్మానం చేయడం జరిగిందన్నారు. అనంతరం కొమరవెళ్ళి శంకరయ్య మాట్లాడుతూ తన మీద నమ్మకంతో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రం చైర్మన్‌గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సత్రం అభివృద్ధికి అందరితో కలిసి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కైలాస ప్రశాంత్, ఉమేష్, ఉప్పల చంద్ర శేఖర్, అత్తెల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

శిశు మరణాలు సంభవించకుండా విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లాలో శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంభవించిన పిల్లల మరణాల కారణాలను ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ రాణి వివరించగా, జిల్లా ఆసుపత్రిలోని పీడియాట్రీషియన్స్, గైనకాలజిస్ట్, చిన్న (పిల్లల వైద్యుల) ద్వారా. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ద్వారా పూర్తి వివరాలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ మంచి వైద్య సౌకర్యాలు ఉన్న ఈ జిల్లాలో జనవరి నుంచి మార్చి వరకు 3 నెలల్లో సుమారు 33 మంది శిశు మరణాలు సంభవించడంపై జిల్లా కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇక నుంచి జిల్లాలో శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీ నమోదు సమయంలో పోషకాహారం గురించి, బిడ్డ పెరుగుదల గురించి, ఐఎఫ్ఏ టాబ్లెట్లు వేసుకోవడం దగ్గర నుంచి ప్రతినెల పరీక్షలు నిర్వహించు కునేందుకు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీకి అవగాహన కల్పించాలని తెలిపారు, గర్భిణీ స్త్రీ నమోదు దగ్గర నుంచి ప్రసవం అయ్యేంతవరకు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, గర్భిణీ స్త్రీలు, ప్రసవించిన మహిళలపై ఆస్పత్రిలోని గైనకాలజిస్టులు పీడియాటిషన్స్' డిస్చార్జ్'అయ్యేంతవరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీగా ఉన్నప్పుడు రక్తహీనత, షుగరు, బీపి, తరచుగా అబార్షన్లు కావడం వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బిడ్డ వయసు సంవత్సరం వచ్చే వరకు తప్పనిసరిగా వైద్యులు, సిబ్బంది వారి ఇళ్లను సందర్శించాలని ఆదేశించారు. తద్వారా శిశు మరణాలను పూర్తిగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ పీవో సి హెచ్ ఐ డాక్టర్ విజయ రాణి, జిల్లా ఆసుపత్రి పీడియాటిషన్ డాక్టర్ వేణు, డాక్టర్ అంజలి గైనకాలజిస్ట్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ శ్రీదేవి డాక్టర్ వి వి,రావు డాక్టర్ రజిని, తదితరులు పాల్గొన్నారు.



ఖబర్దార్ కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకో

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య



నవతెలంగాణ-అక్కన్నపేట

ఖబర్దార్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిల్లర మాటలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని అక్కన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజకీయంగా ఎదగాలని చూడడం మంచి పద్ధతి కాదన్నారు. ఏదో ఇష్టం వచ్చినట్టు నిందలు వేసి సైలెంట్ గా ఉంటే సరిపోదని నువ్వు చేసిన వ్యాఖ్యలకు నిజ నిజాలతో ఆధారాలు చూపించాలన్నారు. ఇలా లేనిపోని అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని, రాబోవు రోజుల్లో తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, బానోతు రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

- టౌన్ ప్లానింగ్ అనుమతులపై వాడి వేడి చర్చ
- డిప్యూటేషన్ పై వచ్చిన అధికారులను వెంటనే వెనక్కి పంపించాలి
- మున్సిపల్ కమిషనర్ కూర్చోవడంపై వివాదంకు తెరలేపిన మున్సిపల్ కౌన్సిల్
- సరి కాదంటున్న బిజెపి కౌన్సిలర్

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కొంతమంది లబ్ధిదారులు అమ్ముకుంటున్నారని, వారికి మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు సర్వసభ్య సమావేశంలో కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజునర్సు అధ్యక్షతన సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది కౌన్సిలర్లు నవతెలంగాణ తో మాట్లాడుతూ డిప్యూటేషన్‌పై వచ్చిన ఓ అధికారి సిద్దిపేటకు వచ్చిన అవార్డులపై చులకనగా మాట్లాడుతున్నారని, పారిశుద్ధ్య కార్మికులపై దుర్భాషలాడుతున్నారని, శానిటేషన్ విభాగంలో కూడా ఓ అధికారిని కౌన్సిలర్ల మాటకు గౌరవం ఇవ్వడం లేదని, డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులను తిరిగి వారి స్థానానికి పంపించాలని కోరినట్లు తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులు తమ ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్నారని, అనుమతుల విషయంలో నిబంధనలు పాటించడం లేదని అన్నారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు కౌన్సిలర్ ఫోన్ చేసిన ఫోన్ ఎత్తడం లేదని, సరైన సమాధానం ఇవ్వడంలేదని అన్నారు. అనేక వార్డుల్లో విద్యుత్ స్తంభాలపై బల్బులు వెలగడం లేదని, వాటిని మార్చాలని కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కౌన్సిలర్లు సూచించిన సమస్యలన్నిటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు ఈ వర్షాకాలం సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ ఆసీనతపై కొత్త వివాదం

మున్సిపల్ కమిషనర్ ప్రసన్నా రాణి సమావేశ సమయంలో వేదికపై మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల వద్ద కూర్చుండగా, కమిషనర్ అధికారుల వద్దనే కూర్చోవాలని కౌన్సిల్ సభ్యులు అడ్డుపడగా, చేసేదేమీ లేక కమిషనర్ అధికారుల ముందుఉన్న కుర్చీలో కూర్చున్నట్లు సమాచారం. గతంలో కొంత మంది కమిషనర్లు అధికారుల వద్ద కూర్చున్నారు, మరి కొంత మంది కమిషనర్లు వేదికపై కూర్చున్నారు. కానీ ఈ మధ్యకాలంలో కమిషనర్లు వేదిక పైన కూర్చుంటున్నారు.



మహిళా కమిషనర్‌ను కింద కూర్చోమనడం సరికాదు

మున్సిపల్ కమిషనర్ అవినీతికి మద్దతు ఇవ్వలేరని, ఆమెను మున్సిపల్ మీటింగ్‌లో కమిషనర్‌ని అవమానించి కింద కూర్చోబెట్టడం సరికాదని 17వ వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి రాధవేణుగోపాల్ అన్నారు. 'నవతెలంగాణ'తో ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు పాత కమిషనర్లను మున్సిపల్ మీటింగ్ లో మీ పక్కకే కూర్చోబెట్టుకొని మరి మున్సిపల్ మీటింగ్ నడిపించారని, ఈరోజు మీ ఆటలు సాగటం లేదని మహిళా కమిషనర్‌ను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. జరిగిన సంఘటనను బీజేపీ పార్టీ పక్షాన ఖండిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలలో గెలుపోటములు సహజం

- ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు



నవతెలంగాణ-మర్కుక్

క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రశాంత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ఉమ్మడి జగదేవపూర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు జెర్సీని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లటడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమికి గెలుపు నాంది అన్నారు. లీగ్‌లో మొదట తలపడిన ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ, డైరెక్టర్ ఎస్సీ పరశురాం, సీనియర్ క్రీడాకారులు ప్రభాకర్, శేఖర్, కర్ణాకర్, రాజు, శ్రీకాంత్, నవీన్, గౌతం, క్రీడాకారులు, తదితరులున్నారు.

నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలి

- మంత్రి దామోదర్‌ను కలిసిన నిర్వాసితులు

నవతెలంగాణ-గజ్వేల్



పరిహారం ఇవ్వకుండా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల్లో భాగంగా నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని మంత్రి దామోదర్ రాజనర్సింహను కొండపోచమ్మ, రంగా నాయక్ సాగర్ నిర్వాసితులు కలిసి వినతి పత్రం అందించారు. సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వాసితులు కలిసి పలు సమస్యలు వివరించారు. ఊరుకు ఊరు నిర్మించి అదే విధంగా గ్రామపంచాయతీగానే ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఆర్అండ్ఆర్ కాలనీలో ప్లాట్లు, ఇల్లు ఇవ్వాలని వారు కోరారు. ఇంతవరకు నిర్వాసితులకు చాలామందికి పరిహారం ఇవ్వలేదని ప్రస్తుతం ప్రభుత్వం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుంచి కాళీ చే చేస్తున్నారని తమ పూర్తిగా పరిహారం వచ్చేవరకు ఇండ్లు ఖాళీ చేయించకుండా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఒంటరి మహిళలకు కోర్టు ఆదేశాల మేరకు పూర్తి ప్యాకేజీలు ప్లాట్లు రాలేదని వారు గుర్తు చేశారు. ప్రాజెక్టు కొరకు వాడుకొని భూములను తిరిగి ఇవ్వాలని వారు కోరారు. కొండపోచమ్మ నిర్వాసితులు సమస్యలను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల, బలిపురం, చిన్నకోడూర్, తదితర గ్రామాల నిర్వాసితులు మంత్రిని కలిశారు.

శీనివాస్ మృతి కల్లు గీత కార్మిక సంఘానికి తీరని లోటు

- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సోషల్ మీడియా రాష్ట్రకో కన్వీనర్ మెఠింద్ల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ శ్రీనివాస్ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్య క్రియలలో రమణతో పాటు సంఘం రాష్ట్ర నాయకత్వం పాల్గొంది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి కార్మిక సంఘానికి తీరని లోటు అని అన్నారు. శ్రీనివాస్ కల్లుగీత కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేశాడని తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, గీత సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోహెడ కొమరయ్య, బండ కింది అరుణ్, జనగాం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వెంకట నరసయ్య, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమడ్ల రవీందర్, ఆనగోని నర్సిములు, సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, నవీన్, శంకరయ్య, లింగం, చందు, గణేష్, కనకయ్య, రామ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం సరికాదు

- తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



తహశీల్దార్ కార్యాలయం లో కుల ఆదాయ సర్టిఫికెట్ అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాను చేపట్టారు. మిరుదొడ్డి తహశీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రోజులు గడిచినా అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. కుల, ఆదాయ బీసీ సర్టిఫికెట్ల కోసం నెల రోజులుగా తిరుగుతున్నామని ఆరోపించారు. కార్యాలయం చుట్టూ రోజు తరబడి తిరుగుతున్నప్పటికీ సర్టిఫికెట్లు అందజేయడం లేదన్నారు. సర్టిఫికెట్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు సర్టిఫికెట్లు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి



కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి గ్రామానికి చెందిన కళ్యాణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండడంతో ప్రమాద బీమా ద్వారా రూ.2 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి చెక్కును ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేశారు. అధైర్య పడవద్దని బాధిత కుటుంబాన్ని ఓదార్చి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఆ పార్టీ నాయకులు సత్యనారాయణ,బాపురెడ్డి, మల్లేశం, కిష్టయ్య పాల్గొన్నారు.

శ్రీ మహంకాళి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్‌లో గకల మహంకాళి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు మొర్సు ప్రశాంత్ రెడ్డి సోమవారం తెలిపారు. చండీహెూమం ,శ్రీ సూక్త అష్టోత్తర అభిషేకం ,అమ్మవారి విశేష అలంకరణ ,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ మహంకాళి అమ్మవారి కృపా కటాక్షములు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహకాళి దేవాలయ కమిటీ నిర్వహకులు మొర్సు ప్రశాంత్ రెడ్డి, మొర్సు చంద్రశేఖర్ రెడ్డి,విబిషన్ రెడ్డి, తదితరులున్నారు.

రఘునందన్ రావు గెలుపుతో మొక్కు చెల్లింపు

నవతెలంగాణ-రాయపోల్



మెదక్ ఎంపీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికల ముందు రఘునందన్ రావు 108 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకోవడం జరిగిందని ఆ మొక్కు చెల్లించడం జరిగిందని ఉమ్మడి దౌల్తాబాద్ మండలం మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్ శివాలయంలో కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లిస్తున్న తలారి నర్సింలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలకు, బీఆర్ఎస్ పార్టీ డబ్బులు ఎర్ర చూపిన ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా బీజేపీ అభ్యర్థిని ఆదరించడంతో రఘునందన్ రావును గెలిపించడం హర్షించదగ్గ విషయమన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం జ్ఞానవంతుడు రఘునందన్ రావు సరైన నాయకుడని ప్రజలు నమ్మారు కాబట్టే ఎంపీగా గెలిపించారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలుపొందితే ప్రజ్ఞాపూర్ శివాలయంలో 108 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకోవడం జరిగిందన్నారు. అదే కోరిక మేరకు మాధవనేని రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలుపొందడం జరిగిందని దానిలో భాగంగానే సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించడం జరిగిందన్నారు.

ఆగౌరవ పరచాలనే ఉద్దేశం మాకు లేదు



నవ తెలంగాణ-సిద్దిపేట

మున్సిపల్ మహిళ కమిషనర్‌ను అగౌరవపర్చాలన్న ఉద్దేశ్యం తమకు ఏమాత్రం లేదని, కొంత మంది పనిగట్టుకొని మహిళ కమిషనర్‌ను అవమాన పర్చారని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, ధర్మవరం బ్రహ్మం, కలకుంట్ల మల్లికార్జున్, గాదగోని వినోదౌడ్, గుండ్ల యోగిలు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎప్పుడు కూడా మహిళలను, మహిళ అధికారులను అగౌరవ పర్చలేదన్నారు. మహిళలను గౌరవించడమే తమ మొదటి కర్తవ్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి కౌన్సిలర్లకు కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. ఏదైనా పని మీద వెళ్లితే పట్టించుకోకుండా కౌన్సిలర్లమన్న కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని వాపోయారు. పట్టణంలో ఎన్ని భవనాలకు అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదని, కోర్టులో వాదనాలు నడుస్తున్న వాటికి అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. మహిళ కమిషనర్‌ను అవమాన పర్చారని కొంత మంది చేస్తున్న తప్పుడు ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కో-అప్షన్ సభ్యులు సయ్యద్, బిఆర్ఎస్ నాయకులు వంగ తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.